క్లుప్తంగా

నేడు ఎస్సీల ఆత్మీయసదస్సు

పెనుగంచిప్రోలు: జగ్గయ్యపేట ఎస్‌జీఎస్ కళాశాలలో మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు జరిగే నియోజకవర్గ ఎస్సీల ఆత్మీయ సదస్సును విజయవంతం చేయాలని నెడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ సోమవారం కోరారు. ఈ ఆత్మీయ సమావేశానికి బాపట్ల ఎంపీ నందిగం సురేష్, విజయవాడ ఎంపీ కేశినేని నాని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే, విప్ సామినేని ఉదయభాను, నందిగామ, పామర్రు ఎమ్మెల్యేలు డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాదిగ కార్పొరేషన్ కె.కనకారావు, మాల కార్పొరేషన్ చైర్మన్ పి.అమ్మాజీ, లెడ్‌క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ హాజరుకానున్నట్లు చెప్పారు. ఎస్సీలంతా హాజరు కావాలని ఆయన కోరారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, ఎస్సీ సెల్ నాయకులు వేల్పుల విజయ్‌కుమార్, ఇ.రవీంద్ర, రాజశేఖర్ ఉన్నారు.

గోశాలకు వరిగడ్డి వితరణ

పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మవారి గోశాలలో గోవుల కోసం తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్‌కు చెందిన భక్తుడు పాలపాటి నాగయ్య రూ.15 వేల విలువైన వరిగడ్డిని అందజేశారు. గడ్డిని తన సొంత ఖర్చులతో ట్రాక్టర్‌పై తెచ్చి ఆలయ అధికారులకు అప్పగించారు. . దాతకు ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. సంఆలయ ఈవో కె రమేష్‌నాయుడు మాట్లాడుతూ దాతలు గోవుల కోసం వరిగడ్డి అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

రూ.50 వేలు విరాళం



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి కృష్ణాజిల్లా చల్లపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన ఆలోకం కోటేశ్వరరావు, శివపార్వతి దంపతులు రూ.10,116 విరాళంగా ఆలయ ఏఈవో తిరుమలేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఉపాలయం అంకమ్మవారి ఆలయ గోపురం వెండి తాపడం తయారీకి రూ.40,116 అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.

దొంగతనాల నివారణకు చర్యలు

నందిగామ: నందిగామలో దొంగతనాల నివారణే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఇన్స్పెక్టర్ హనీష్ తెలిపారు. దొంగతనాల నివారణలో భాగంగా ముందు జాగ్రత్తగా రాత్రిపూట విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి సైరన్లను సోమవారం ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ కొత్త వ్యక్తుల సంచారంపై ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరిపైనైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇక నుంచి రాత్రి సమయంలో ప్రత్యేకంగా పోలీసు సిబ్బంది సైరన్లతో పట్టణంలో గస్తీ విధులు నిర్వహిస్తారని తెలిపారు. ఎస్సై పండు దొర పాల్గొన్నారు.

నిందితులను శిక్షించాలి



నందిగామ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిచేసిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ అద్దంకి మణిబాబు డిమాండ్ చేశారు. సీఎంపై దాడికి పాల్పడినవారిని శిక్షించాలని కోరుతూ పార్టీ లీగల్‌సెల్ ఆధ్వర్యంలో నందిగామ తహసీల్దార్ వై.సరస్వతికి సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో న్యాయవాదులు కొమ్మినేని మల్లేశ్వరరావు, బొమ్మిశెట్టి ఫణికుమార్, విజయభాస్కర్, అశోక్‌కుమార్, రంగారావు, చిన్నబాబు, ఆజాద్, కరిముల్లా, ప్రభాకర్, సుమన్, రవికుమార్ ఉన్నారు.

బీసీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



జగ్గయ్యపేట: నియోజకవర్గ బీసీల ఆత్మీయ సదస్సు సందర్భంగా సోమవారం పట్టణంలో బీసీ నాయకులు భారీ ర్యాలీ చేశారు. నియోజకవర్గంలోని 75 గ్రామాల నుంచి బీసీ నాయకులు పట్టణంలోని ఎస్‌జీఎస్ కళాశాలలో జరిగే సదస్సుకు భారీగా తరలివెళ్లారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను స్వగృహం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలాలతోపాటు నందిగామ మండల ఏటిపట్టు గ్రామాల నుంచి బీసీలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్గౌడ్, ఆవుల భవానీ, వేముల మల్లేశ్వరరావు, చావల వెంకటేశ్వర్లు, దేరంగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే సమగ్రాభివృద్ధి

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



నందిగామలోని చక్రాలబజారులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ప్రజల సంపూర్ణ మద్దతు, సహకారంతోనే నందిగామ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయగలిగామని ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు అన్నారు. నందిగామలోని చక్రాల బజార్, విద్యుత్ సబ్‌స్టేషన్, బీసీకాలనీ తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల ప్రభుత్వ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని ప్రజలకు వివరించారు. నందిగామ అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వచ్చిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావుకు ప్రజలు ఎదురేగి స్వాగతం పలికారు.

నందిగామ అభివృద్ధే నిదర్శనం..

ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఐదేళ్లలో సమర్థవంతమైన పాలన అందించామనడానికి నందిగామలో చేపట్టిన అభివృద్ధి పనులే నిదర్శమని పేర్కొన్నారు. ముఖ్యంగా నందిగామకు ఆర్‌డీవో కార్యాలయం, కేంద్రీయ విద్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయించిన ఘనత తమకే దక్కిందన్నారు. నందిగామ ప్రజల అవసరాల దృష్ట్యా 100 పడకల ఆస్పత్రి నిర్మాణానికి సైతం శంకుస్థాపన చేశామన్నారు. ప్రజలు ఆశీర్వదించి మరోమారు అవకాశమిస్తే ఆస్పత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషిచేస్తామని తెలిపారు. ప్రజలకు మంచి చేయటం కూడా తప్పే అన్నట్లుగా ప్రతిపక్ష నాయకులు వ్యవహరిస్తుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అభివృద్ధిని కాంక్షించే ప్రతిఒక్కరు తనకు మద్దతు పలకాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వార్డు కన్వీనర్ నాదెండ్ల నరేంద్ర, నాయకులు ఓర్సు జ్వాలా, చిరుమామిళ్ల చైతన్యకుమార్, నెలకుదిటి శివనాగేశ్వరరావు, పిఎల్ నరసింహారావు, షేక్ ఫాతిమా, తోట అంజారావు, బండారు వెంకట్రావ్, షేక్ యాకుబ్ అలీ, షేక్ షరీఫ్, కొండ, విజయభాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకోవడం తగదు

టీడీపీ నాయకులకు ఎమ్మెల్సీ హితవు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: అభివృద్ధిని అడ్డుకునే సంస్కృతిని ఇక్కడి టీడీపీ నాయకుల్లోనే చూస్తున్నామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ ధ్వజమెత్తారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ నందిగామలో రోడ్డు విస్తరిస్తుంటే అడ్డుకుంటారు..గాంధీ విగ్రహం పెడుతుంటే వద్దంటారు.. విగ్రహాలను క్రమపద్ధతిలో ఏర్పాటు చేస్తుంటే అడ్డుపడతారు..వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఎక్కడ మంచిపేరు వస్తుందోనని అభివృద్ధిని అడ్డుకోవడం తగదని టీడీపీ నాయకులకు హితవు పలికారు. ప్రజలకు మంచి చేస్తున్నా కూడా టీడీపీ నేతలు అడ్డుకుంటున్నారంటే వారిని ఏమనాలో కూడా అర్థం కావటం లేదని చెప్పారు. గతంలో ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య, మంత్రిగా దేవినేని ఉమామహేశ్వరరావు ఉండి కూడా నియోజకవర్గానికి ఏమీ చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకుంటున్న టీడీపీలో మనసు చంపుకుని ఉండలేక పలువురు కీలకనాయకులు ఆపార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీలో చేరడం శుభపరిణామమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన నాయకులు టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం నందిగామ రాజకీయాల్లో కీలకఘట్టమని అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన ప్రధాన వ్యక్తులు సైతం ఆపార్టీ విదివిధానాలు నచ్చక, ఆపార్టీ నందిగామ నాయకురాలి వ్యవహారతీరుకు విసుగుచెంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీల్లోని ప్రధాన నాయకులు ఒక్కసారిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం కీలకపరిణామమని పేర్కొన్నారు.

సీవిజిల్ ఫిర్యాదుల్లో నందిగామ టాప్..

విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో సీవిజిల్ యాప్‌లో 400 ఫిర్యాదులు నమోదైతే ఒక్క నందిగామలోనే 147 ఫిర్యాదులు అందాయని, వాటిలో టీడీపీ చేసిన ఫిర్యాదు 102 ఉన్నాయని ఎమ్మెల్సీ అరుణకుమార్ ఎద్దేవా చేశారు. ముక్కపాటి కాలనీలో విరాళాలు, సొంతఖర్చుతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కట్టుకుంటున్నా టీడీపీ నాయకులకు మనసొప్పలేదని విమర్శించారు. మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభివృద్ధిని అడ్డుకోవడం తగదన్నారు. ఇకనైనా ఆమె తనతీరు మార్చుకోవాలని హితవు పలికారు.

సమావేశంలో నాయకులు బోడపాటి బాబురావు, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, గోపు శ్రావణ్, యరగొర్ల రామారావు, షేక్ కరిముల్లా, షేక్ హసీనాబేగం, కొమ్ము విజయరాజు, కన్నెగంటి జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలిన ప్రజలు



పరిటాల నుంచి వెళ్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు



వీరులపాడు మండలం నుంచి తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు



రాఘవాపురం నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు



కొత్తపేట నుంచి తరలివెళ్తున్న నాయకులు



సభకు తరలివెళ్తున్న గండేపల్లివాసులు

కంచికచర్ల : కృష్ణాజిల్లా గుడివాడలో సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన 'మేమంతా సిద్ధం' సభకు కంచికచర్ల మండలం నుంచి భారీగా ప్రజలు తరలివెళ్లారు. మండలంలోని పరిటాల, మోగులూరు, గండేపల్లి, కీసర, కొత్తపేట, పరిటాల, పేరకలపాడు, బత్తినపాడు, పెండ్యాల, వేముపల్లి, గనిఆత్కూరు, చెవిటికల్లు తదితర గ్రామాల నుంచి బస్సులు, కార్లల్లో భారీగా ప్రజలు తరలివెళ్లారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన బస్సుయాత్ర, భారీ బహిరంగసభకు మండల ప్రజల నుంచి విశేషస్పందన లభించిందని వైఎస్సార్ సీపీ గ్రామ సచివాలయ మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు తెలిపారు.

వీరులపాడు: గుడివాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన మేమంతా సిద్ధం బహిరంగసభకు వీరులపాడు మండలం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సోమవారం పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఆయా గ్రామాల నుంచి వెళ్తున్న వాహనాలను పార్టీ నాయకులు జెండాఊపి ప్రారంభించారు. నాయకులు చెంద్యాల రామకృష్ణ, తోట నారాయణరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందిగామ: కృష్ణాజిల్లా గుడివాడలో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగసభకు సోమవారం నందిగామ నియోజకవర్గ నలుమూలల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు. ఉదయం 10 గంటల నుంచి ప్రత్యేక బస్సులు, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలపై తరలివెళ్లడం కనిపించింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో ఇటీవల హత్యాయత్నం జరిగిన తర్వాత జరుగుతున్న మొదటి సభ కావడంతో ఆయనను చూసేందుకు అభిమానులు మండుటెండను సైతం లెక్కచేయకుండా తరలివెళ్లారు. నందిగామ పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి అభిమానులు భారీగా తరలివెళ్లారు.

ఓర్వలేకనే సీఎం జగనన్నపై దాడి



మాట్లాడుతున్న వేల్పుల రవికుమార్, పక్కన ఎస్సీ, బీసీ నాయకులు

పెనుగంచిప్రోలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడిచేసి నట్లేనని నెడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ అన్నారు. పెనుగంచిప్రోలులో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఏరాయి దొరికితే ఆరాయితో దాడి చేయండి అని చెప్పడంతోనే రెచ్చిపోయిన పచ్చ మూకలు సీఎం జగన్‌పై రాళ్లతో హత్యాయత్నం చేశాయన్నారు. ప్రజల్లో జగనన్నకు వస్తున్న ప్రజాస్పందన చూసి ఓర్వలేక ఆయనపై దాడికి ప్రేరేపించడం హేయమైన చర్య అన్ని పేర్కొన్నారు.భౌతిక దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచివి కావన్నారు. వైఎస్ అభిమానులు తలుచుకుంటే ప్రతిపక్షాల నాయకులు రాష్ట్రంలో ఎక్కడా తిరగలేరన్నారు. ఇది ఖచ్చితంగా టిడిపి ముసుగులో ఉన్న రౌడీలే చేశారని అనుమానం వ్యక్తంచేశారు. సీఎం జగనన్నకు హాని తలపెడితే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు చూస్తూ ఊరుకోరన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ మాటలు కూడా అత్యంత దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, మైనింగ్ కార్పొరేషన్ డైరక్టర్ బత్తుల రామారావు, సచివాలయాల మండల కన్వీనర్ కన్నమాల శామ్యూల్, మండల ట్రేడ్ యూనియన్ కన్వీనర్ దేరంగుల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ నాయకులు రవీంద్ర, వేల్పుల విజయ్ కుమార్, పి.రాజశేఖర్, కత్తుల వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు ఓర్సు కొండలు, అంగజాల కాశీరాజ్, ఓర్సు గోపయ్య, బోళ్ల లింగరాజు, మదార్‌సాహెబ్, చేని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవ వేడుకలు



ఇంటూరి చిన్నాను సన్మానిస్తున్న చర్చి సంఘస్తులు

బలుసుపాడు(జగ్గయ్యపేట): మండలంలోని బలుసుపాడు సీఎస్ఐ చర్చి ప్రథమ వార్షికోత్సవం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జగ్గయ్యపేట సౌత్ చర్చి డీనరీ చైర్మన్ జి.దర్శన్ సుందర్, పలువురు పాస్టర్లు దైవ సందేశం ఇచ్చారు. ఈసందర్భంగా పేట మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్(చిన్నా) మాట్లాడుతూ గ్రామంలో సీఎస్ఐ సంస్థ ద్వారా గతంలో సీఎస్ఐ ఎయిడెడ్ పాఠశాలను నిర్వహించారని, ఇక్కడ విద్యనభ్యసించిన ఎంతోమంది నేడు ఉన్నత పదవుల్లో ఉండటం సంతోషదాయకమన్నారు. సీఎస్ఐలో ఉపాధ్యాయులుగా పనిచేసిన మైల జాన్‌పీటర్, చిరంజీవమ్మ పేరుతో వారి కుటుంబసభ్యులు స్థలం ఇవ్వడంతోపాటు చర్చి నిర్మాణానికి కృషిచేయడం స్ఫూర్తిదాయకమన్నారు. క్రైస్తవుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేయగా, పేట నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో చర్చిల నిర్మాణానికి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తన సహకారాన్ని అందించారని కొనియాడారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న పేట సీఎస్ఐ టౌన్ చర్చి, క్రిస్టియన్‌పేట డీనరీ చైర్మన్లు ఎస్.పాల్‌రాజు, గంధం రవి, పాస్టర్లు జి.ప్రభుదాసు, డి.విజయలక్ష్మి, గ్రామ సర్పంచి వై.సూర్యప్రకాష్, వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు ఎ.గోపాలరావు, పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుంచపు నారాయణ, విద్యుత్ ఏఈ ఎ.సూర్యప్రకాష్, పేట సీఎస్ఐ టౌన్ చర్చి కమిటీ సభ్యులు, సంఘపెద్దలు, సంఘస్తులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు అహర్నిశలు కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: స్థానిక క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో బహుజన సేవాసమితి అధ్యక్షుడు ప్రత్తిపాటి సూర్యం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎమ్మెల్సీ అరుణకుమార్ పాల్గొని బీఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధనకు అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్‌కు నివాళులర్పించిన వారిలో బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్, రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు కోట రవీంద్ర, పెసరమల్లి శేఖర్, పిల్లి జయరాజు, ప్రభుదాసు, ఖాజా మొహిద్దీన్, మేకల దుష్యంత్, మార్కపూడి రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన



కంచికచర్ల : చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటాయని, అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఫైర్ అధికారి తలశిల శ్రీనివాసరావు పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణపై సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, ఆల్ఫాహోటల్ వద్ద అగ్నిమాపక కేంద్ర సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఫైర్ సిబ్బంది బి.శ్రీను, ఎస్కే తాజుద్దీన్, బి.సంజీవ్ వర్మ, షేక్ సుభాని, శ్రీనివాసరావు, జీ రాజశేఖర్, బి.జీవన్, ఎం.అశోక్ పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

పెనుగంచిప్రోలు: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపీపీ గాంధీ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో హర్షసాయి సోమవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

వలంటీర్ల రాజీనామాలు



రాజీనామా చేస్తున్న రాఘవాపురం వలంటీర్లు



కొత్తపేటలో రాజీనామా చేస్తున్న వలంటీర్లు

నందిగామ: మండలంలో వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన 12మంది వలంటీర్లు రాజీనామాలు చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో ఎం.విశ్వనాథ్‌కు సోమవారం అందజేశారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి: మండలంలోని మక్కపేట, లింగాల గ్రామాలకు చెందిన గ్రామ వలంటీర్లు 40 మంది తమ విధులకు రాజీనామా చేశారు. ఈమేరకు రాజీనామా పత్రాలను ఎంపీడీవో టీసీకేజే భరత్‌రాజ్‌కు సోమవారం అందజేశారు.

కంచికచర్ల మండలంలో..

కొత్తపేట(కంచికచర్ల): మండలంలోని కొత్తపేట సచివాలయ పరిధిలో పదిమంది వలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామాపత్రాలను సచివాలయ కార్యదర్శి బి.రాజ్యలక్ష్మికి అందజేశారు.

జగ్గయ్యపేట మండలంలో..

చిల్లకల్లు(జగ్గయ్యపేట): మండలంలోని పలు గ్రామాలకు చెందిన 33 మంది వలంటీర్‌లు సోమవారం రాజీనామా చేసినట్లు ఎంపీడీవో రమేష్‌బాబు తెలిపారు. అనుమంచిపల్లి 21 మంది వలంటీర్లు, గంర్రాయి 10మంది, ఎస్ఎంపేట, చిల్లకల్లులో ఇద్దరు వలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపీడీవో వివరించారు.

రాజకీయ నాయకులతో ఆర్డీవో సమీక్ష



నందిగామ: నందిగామ ఆర్డీవో, నియోజకవర్గ ఎన్నికల అధికారులు ఎ.రవీంద్రరావు నియోజకవర్గంలోని అన్ని రాజకీయపార్టీల నాయకులతో సోమవారం సమావేశమయ్యారు. కొద్దిరోజుల్లో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన పత్రాలు, అఫిడవిట్ తదితర అంశాలను వారికి వివరించారు. నామినేషన్ల సమయంలో పాటించాల్సిన నిబంధనలపై వారికి అవగాహన కల్పించారు. సమావేశంలో అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతోపాటు నందిగామ, కంచికచర్ల తహసీల్దార్లు వై.సరస్వతి, వి.సుస్వాగతం, ఎలక్షన్ డీటీ షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి కీలక నేతలు













నందిగామ నియోజకవర్గంలోని టీడీపీ, కాంగ్రెస్‌లకు చెందిన కీలక నేతలు ఆపార్టీలను వీడి విజయవాడ ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో 2014 ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బోడపాటి బాబురావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, టీడీపీ ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు కన్నెగంటి జీవరత్నం, టీడీపీ నాయకుడు వడ్డెల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ యరగొర్ల పద్మావతి సోదరుడు, మాజీ పోలీస్‌అధికారి యరగొర్ల రామారావు, ఆర్యవైశ్య నాయకుడు గోపు శ్రావణ్, సీనియర్ నాయకుడు, వ్యాపారవేత్త కొమ్ము విజయరాజు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా, షేక్ హసీనా బేగం ఉన్నారు. వీరికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అరుణకుమార్ పాల్గొన్నారు. – నందిగామ టౌన్